ప్రజాశక్తి
శుక్రవారం 27 అక్టోబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కారంపూడి మండలం పేటసన్నిగండ్లలో ఒకప్పుడు వరి సాగైన పొలం ఇప్పుడు బీడుగా మారడంతో మేత మేస్తున్న మేకలు

కరువు కోరల్లో పల్నాడు

- దిగుబడి భారీగా తగ్గే ప్రమాదం
- 3 లక్షల ఎకరాలు ఖాళీ
- రబీ సాగుకు తగ్గుతున్న అవకాశాలు
- ప్రభుత్వానికి కలెక్టర్ నివేదిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పల్నాడు జిల్లా పూర్తిగా కరువు కోరల్లో చిక్కుకుంది. ఈ ఏడాది ఏర్పడిన తీవ్ర వర్షాభావం ప్రభావంతో 28 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు తీవ్ర రూపం దాల్చాయి. మొత్తం విస్తీర్ణంలో వ్యవసాయ పంటలు 50 కంటే తక్కువగా సాగయ్యాయి. ఉద్యాన పంటల సాగుకూడా గణనీయంగా తగ్గింది. మొత్తంగా 3 లక్షల ఎకరాల్లో పంటలేయడానికి వాతావరణం పరిస్థితులు సహకరించలేదు. వర్షాభావం, జలాశయాల్లో నీటి నిల్వలు లేకపోవడం వల్ల సాగు గణనీయంగా తగ్గింది. సాగైన పొలాల్లో కూడా దిగుబడి 50 శాతం కంటే తక్కువగా రావచ్చని అధికారులు అంచనా వేశారు. దీంతో అన్ని మండలాలను కరవు మండలాలుగా గుర్తించాలని జిల్లా అధికారులు ఇచ్చిన నివేదికపై జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ప్రభుత్వానికి నివేదిక పంపారు.

గత ఏడాది కంటే ఈ ఏడాది వర్షపాతం 28 మండలాలకు 25 మండలాల్లో 50 శాతం కంటే తక్కువగా ఉన్నట్టు నివేదికలు ఇచ్చారు. పత్తి, వరి, మిర్చి, కంది పంటలు దిగుబడి గణనీయంగా తగ్గుతుందని వేసిన పంటలను కాపాడుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమిస్తున్నారని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా సాగర్ ఆయకట్టులో వరి సాగు బాగా తగ్గింది. లక్షా 12 వేల ఎకరాలకు గాను కేవలం 28 వేల ఎకరాల్లోనే పంటలు సాగయ్యాయి. వర్షాభావం వల్ల దిగుబడి ఎకరాకు ఐదారు బస్తాల కంటే ఎక్కువగానే తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

జిల్లాలో మొత్తం 6.80 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది సాగు చేస్తారని అంచనా కాగా ఇప్పటి వరకు 3.80 లక్షల ఎకరాల్లోనే వివిధ రకాల పంటలను సాగు చేశారు. పత్తి 1.90 లక్షల ఎకరాలు, మిర్చి లక్ష ఎకరాలు, కంది 40 వేల ఎకరాలు, వరి 28 వేల ఎకరాలు, ఇతర పంటలు మరో 22 వేల ఎకరాల్లో సాగయ్యాయి. 3 లక్షల లక్షల ఎకరాల భూముల్లో పంటలేమీ వేయకపోవడం వల్ల ఖాళీగా ఉన్నాయి. ఈ భూముల్లో రబీసాగు చేయడానికి కూడా అవకాశాలు మృగ్యమవుతున్నాయి. గత నెల

▶ 2లో

జిల్లాలో 17,37,447 మంది ఓటర్లు

ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసిన గుంటూరు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 17,37,447 మంది ఓటర్లున్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డి గురువారం విడుదల చేశారు. దీని ప్రకారం జిల్లాలో పురుష ఓటర్లు 8,39,405 మంది, మహిళా ఓటర్లు 8,95,178 మంది, థర్డ్ జెండర్ 214 మంది ఉన్నారు. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 55,773 మంది అధికంగా ఉన్నారు. ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు పురుషులు 637 మంది, స్త్రీలు 185 మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు పురుషులు 1754 మంది, స్త్రీలు 74 మంది ఉన్నారు.

ఈ ముసాయిదా జాబితాపై ఈనెల 27 నుండి డిసెంబర్ 9వ తేదీ వరకూ క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరిస్తారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు నవంబర్ 4, 5, డిసెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్‌లు నిర్వహిస్తారు. డిసెంబర్ 26న క్లెయిమ్‌లు, అభ్యంతరాలు పరిష్కరించి వచ్చే ఏడాది జనవరి 5న తుది ఓటరు జాబితా ప్రకటిస్తారు. 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే వారు కూడా ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఓటర్లందరూ తమ ఓటరు కార్డును ఆధార్ నెంబర్‌తో అనుసంధానం చేయటానికి ఫారం 6బి అందచేయాలని కలెక్టర్ తెలిపారు. కొత్తగా ఓటు నమోదుకు ఫారం-6, ఓటర కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయటానికి ఫారం-6బి, విదేశాలలో నివశిస్తున్న భారతీయ ఓటరు నమోదుకు ఫారం-6ఎ, ఓటరు తొలగింపునకు ఫారం-7, ఓటరు కార్డులో నమోదైన వివరాల మార్పునకు, చిరునామా మార్పునకు ఫారం-8 ఇవ్వాల్సి ఉంటుంది.

2 లో

బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

వైసిపి బస్సు యాత్ర ప్రారంభం

- హాజరైన పలువురు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు
- చంద్రబాబు అవినీతి బండారం బయటపడిందన్న మంత్రి జోగి రమేష్

పరికరం ఉన్న గదిని పరిశీలిస్తున్న జిజిహెచ్ సూపరింటెండెంట్ తదితరులు

మూలన పడిన రూ.కోట్ల పరికరం

- కళ్ల పరీక్షా కేంద్రంలో యూరాలజీ వార్డు మిషన్లు
- గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో అధికారుల నిర్వాకం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్) యురాలజీ వార్డులో రూ.రెండు కోట్ల పరికరాన్ని ఆప్తమాలజీ వార్డులో మూలనపడేసిన ఉదంతం గురువారం వెలుగుచూసింది. ఆపరేషన్ అవసరం లేకుండా కిడ్నీలో రాళ్లు తొలగించే ఈ మిషన్ అందుబాటులో లేకపోవడంతో యూరాలజి వార్డుకు వస్తున్న రోగులకు తిరిగి వెళ్లిపోతున్నారు. ఈ విషయం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ దృష్టికి రావడంతో ఆయన పరిశీలించి ఆగ్రహం వ్యక్తం

▶ 2లో

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ప్రదర్శనలో ఆయుధాల పని తీరు తెలుసుకుంటున్న హిందు స్కూల్ విద్యార్థినులు

విద్యార్థులకు ఆయుధ ప్రదర్శన

ప్రజాశక్తి -పల్నాడు జిల్లా

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ (పోలీసులు విధి నిర్వహణలో శాంతి భద్రతల పరిరక్షణకు ఉపయోగించే ఆయుధాల ప్రదర్శన) నిర్వహించారు. కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ (ఎఆర్) రామచంద్రరాజు ప్రారంభించారు. ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, దర్యాప్తులో ఉపయోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆయుధాల ప్రదర్శన

▶ 2లో

3 లో

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిపిఎం పెదకాకాని మండల కార్యదర్శి ఎన్.శివాజి, తదితరులు

15న ప్రచారభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

వైసిపి బస్సు యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి రూరల్

తెనాలి మండలం కొలకలూరు నుంచి ప్రారంభమైన సామాజిక సాధికార బస్సుయాత్రలో వైసిపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులు జోగిరమేష్, ఆదిమూలపు సురేష్, ఎంపి ఆళ్ల ఆయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, కల్పలత, పోతుల సునీత, ఎమ్మెల్యేలు అన్నాబత్తుని శివకుమార్, హాఫీజ్ ఖాన్, కిలారి రోశయ్య, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్, జెడ్పి చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ నేతత్వంలో నిర్వహించిన యాత్రలో పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. కొలకలూరు నందివెలుగు మీదుగా కంచర్లపాలెం, సోమసుందరపాలెం, కఠెవరం, ముగించుకొని తెనాలి పురవేదిక వద్ద బహిరంగ సభ నిర్వహించారు. గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ చంద్రబాబు అవినీతి బండారం ఇప్పటికి బయటపడిందన్నారు. అన్ని వ్యవస్థలను మ్యానేజ్ చేసుకుని ఇంత కాలం నీతి పరుడుగా చలామణి అయ్యారని ఇప్పుడు ఆయన అవినీతి చిట్టా ఒక్కొటిగా బయటకు వస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రను రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో ఒకేసారి ప్రారంభం చేశామన్నారు. ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం కోస్తాంధ్రలో తెనాలి నుండి రాయలసీమలో సింగనమల నుంచి బస్సు యాత్ర ప్రారంభం చేశామన్నారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివద్ధి సంక్షేమాలపై ప్రజలకు తెలియచేసేందుకు ఈ యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు వైఎస్ జగన్ ప్రభుత్వం చేసిన మేలుపై ఈ ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు మూడు ప్రాంతాల్లోనూ మూడుసభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు సమన్వయకర్తల ఆధ్వర్యంలో 175 నియోజకవర్గాల్లో ప్రజలతో మమేకమవుతామన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బస్సు యాత్ర చేపట్టినట్లు తెలియజేసారు. రాష్ట్ర పట్టణాబివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ అభివద్ధి సంక్షేమం అనే రెండు కళ్ళతో దూసుకుపోతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సాధికారిత బస్సు యాత్ర ద్వారా చేరువవుతుందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు, సామాజిక న్యాయానికి జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలన అవినీతి మయం అన్నారు. ఆయన అవినీతి అక్రమాలు బయటకు రావడంతో టిడిపి క్యాడర్ అయోమయంలో పడిందన్నారు. తమ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతో పవన్ కల్యాణ్ ఇంగ్లీషు మాట్లాడాలని ఆయన సవాల్ చేశారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపు తధ్యమన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న జగన్మోహన్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపు అందుకుంటారని అన్నారు. మహిళా రిజర్వేషన్ ద్వారా మహిళలకు సాధికారిత అందిస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ పేదల సాధికారతకు రూ.1800 కోట్లు సంక్షేమం పేరిట అందించామని అన్నారు. ఇంటింటా తిరిగి ప్రజా అవసరాలను తెలుసున్నామన్నారు.

తెనాలిలో బహిరంగ సభ నిర్వహించిన వేదిక

ఆ నైతిక హక్కు వైసిపికి లేదు : పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రజలందర్నీ నిలువునా మోసం చేసిన వైసిపికి సామాజిక న్యాయ యాత్రలు చేపట్టే నైతిక హక్కు ఎక్కడిదని మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. పట్టణంలోని ఆయన నివాసంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. పేరుకు మాత్రం 'నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు' అని సిఎం అంటున్నారని, ప్రభుత్వం పదవులు దక్కేది, ఆధికారం, ఆధిపత్యం చెలాయించేది మరొకరని అన్నారు. ఎవర్ని మోసం చేయడానికి, మభ్యపెట్టడానికి ఈ దొంగనాటకాలని దుయ్యబట్టారు. అబ్దుల్ సలాం కుటుంబం సామూహిక ఆత్మహ్యతకు బాధ్యులు ఎవరో ముందు తేల్చాలని, డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని అన్యాయంగా చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును తిరిగి జైలుకు పంపాలని, జగన్‌ను ముఖ్యమంత్రి చేయడం కోసం అన్యాయంగా జైల్లో మగ్గిపోతున్న కోడికత్తి శ్రీనుకు బెయిల్ ఇప్పించాలని, 56 బీసీ కార్పొరేషన్లు ద్వారా ఎంతమందికి ఏం మేలు చేశారో చెప్పాలని, ఆ తర్వాతే సామాజిక న్యాయ యాత్రలు చేయాలని అన్నారు. భువనేశ్వరి, లోకేశ్ కార్యక్రమాల గురించి అధికార పార్టీలో అంత ఉలుకెందుకన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించారని, 73 ఏళ్ల వయస్సున్న ఆయన్ను జైలులో ఉంచి రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, హెల్త్ బులిటెన్‌లో కూడా నిజాలు దాస్తున్నారని ఆరోపించారు.

కరువు కోరల్లో పల్నాడు

(మొదటి పేజీ తరువాయి)

రోజులు వర్షాలు లేకపోవడం వల్ల ఆరుతడి పంటలు కూడా సాగు చేయడానికి రైతులు ముందడుగు వేయలేకపోతున్నారు. సాగర్ కాల్వల నుంచి తాగునీటి అవసరాల పేరుతో చెరువులకు నీరు ఇచ్చేందుకు ఐదు టిఎంసిలు ఇటీవల విడుదల చేయగా కొంత నీటిని పంటలకు మళ్లించారు. అయినా సరిపోలేదు. ఒక వైపు వర్షాలు లేకపోవడం, మరోవైపు ఎండల తీవ్రత పెరగ డంతోపంటలను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. నీరు ఎక్కడ దొరికితే అక్కడ ట్యాంకర్ల ద్వారా తెచ్చి కడవలతో పొలాలను తడుపుతున్న దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. నీటిని రవాణా చేయడం, నీటిని పొలాల్లో పైర్లకు చల్లడానికి రైతులకు ఎకరాకు రెండు నుంచి మూడు వేల వరకు అదనపు భారం ఖర్చువుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కరువు పరిస్థితులపై నివేదిక కోరింది. పల్నాడు జిల్లాలోని అన్ని మండలాల్లోనే సాగు సంక్షోభం నెలకొందని అధికారులు నివేదించారు.

విద్యార్థులకు ఆయుధ ప్రదర్శన

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం వల్ల సమాజ శ్రేయస్సు కొరకు పోలీస్ వారు నిర్వర్తించే విధులు గురించి విద్యార్థులకు అవగాహన ఏర్పడి, ప్రేరణ పొందుతారని, తద్వారా యువత పోలీస్ శాఖ, ఇతర భారత బలగాలలో సేవలందించడానికి ముందుకు వస్తారని చెప్పారు. విద్యార్థులకు ఆయుధాలు, సాంకేతిక పరికరాల వివరాలు, వాటి పనితీరును అదనపు ఎస్పీ రామచంద్ర రాజు నరసరావుపేట డీఎస్పీ కెవి మహేష్, ఎఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ, ఆర్ఐలు రవికిరణ్, రమణారెడ్డి, వెంకటరమణ వివరించారు. తదనంతరం నేర దర్యాప్తులో ప్రముఖ పాత్ర పోషించే జగిలాల ప్రదర్శనను చూపించారు.

ప్రజాశక్తి గుంటూరు సిటి

గుంటూరులోని పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో ఓపెన్ హౌస్‌ను అదనపు ఎస్పీ కె.కోటేశ్వరరావు, డీఎస్పీ చంద్రశేఖర్‌రావు ప్రారంభించారు. బాంబుడిస్పోజబుల్ టీం, ఫింగర్ ప్రింట్, పోలీసు కంట్రోల్ రూమ్, కమ్యూనికేషన్స్, గురించి వివరించి నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బందాలు, ఆయుధాల విడి భాగాల సమాచారం తోపాటు ఎకె 47, విల్ పిస్టల్, గ్లో 17, కార్బన్ ఆయుధాలను 207 వజ్ర వాహనం, ల్యాండ్ మైన్ ప్రూవ్ వాహనం, ఇంటర్ సెప్టర్ వాహనాలు, బాడీ ఒన్ కెమెరాలు, డ్రోన్ కెమెరాను ప్రదర్శనలో ఉంచారు. పోలీస్ డాగ్ స్క్వాడ్ బృందాలు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయని. ఎఆర్ అర్ఐలు రాజారావు, థామస్‌రెడ్డి, రమేష్ కృష్ణన్, రాఘవయ్య పాల్గొన్నారు.

గొడవలకెళ్లే ముందు కుటుంబాలను గుర్తు తెచ్చుకోండి

ప్రజాశక్తి-ఈపూరు

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని నరసరావుపేట డీఎస్పీ కెవి మహేష్ కోరారు. మండలంలోని కొచ్చర్ల ఎస్పీ కాలనీలో బుధవారం రాత్రి నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని గొడవలకు దూరంగా ఉండాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులు దృష్టికి తేవాలని సూచించారు. వినుకొండ రూరల్ సిఐ యు.సుధాకర్‌రావు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ఆవేశంతో ఘర్షణలకు పాల్పడితే వారి జీవితంతో పాటు వారిపై ఆధారపడిన కుటుంబాలు దెబ్బ తింటాయని చెప్పారు. పలు చట్టాలపై అవగాహన కల్పించారు.సర్పంచ్ కోపెల దేవరాజ్, ఎస్ఐ షేక్ మహమ్మద్ ఫిరోజ్ పాల్గొన్నారు.

సమాజంలో పోలీసుల పాత్రపై అవగాహన

పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన ఈపూరు జెడ్పి పాఠశాలలో విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మహిళలు, పిల్లలపై లైంగిక దాడులు - సమాజం పట్ల అవగాహన అంశంపై ఎస్సై షేక్ మహమ్మద్ ఫిరోజ్ ఈ పోటీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో పోలీసుల విధులు, సమాజంలో పోలీసుల పాత్ర, పోలీస్ స్టేషన్లో వినియోగించే పరికరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మూలన పడిన రూ.కోట్ల పరికరం

చేశారు. అవసరమైనచోట పరికరాన్ని ఎందుకు వుంచడంలేదని అధికారులపై మండిపడ్డారు. ఆ పరికరాన్ని వెంటనే యురాలజీ వార్డుకు తరలించాలని ఆదేశించారు. యురాలజీ వార్డులో ఖాళీగా ఉన్నా స్టోర్ రూమ్‌లో ఈ పరికరాన్ని ఏర్పాటు చేసి రోగులకు అందుబాటులో ఉంచాలన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను సూపరింటెండెంట్‌కు ఆ విభాగం ఇన్‌ఛార్జి హెచ్‌ఒడి డాక్టర్ మనోహర్ వివరించారు. ఎన్ఎంసి ప్రకారం సర్జరీ అయిదో విభాగం తాత్కాలికంగా తీసుకోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. యురాలజీ విభాగంలో మహిళల కోసం వార్డును అప్పగించాలని రాతపూర్వకంగా కోరాలని సూపరింటెండెంట్ సూచించారు. స్టోర్ రూమ్‌లో ఉన్న సామగ్రిని లేబర్ రూమ్‌లోకి మార్చాలని సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ సతీష్ కుమార్‌ను ఆదేశించారు. నిరూపయోగంగా ఉన్న ఒక గదిని శుభ్రం చేసి రంగులేసి అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు కేటాయించాలని చెప్పారు. ఇదే వార్డులో నిరూపయోగంగా ఉన్న మరో గదిలోని సిమెంట్ దిమ్మెను తొలగించాలన్నారు. ఈ గదిని యురాలజీ రోగులకు ప్రిపరేషన్ రూమ్‌గా వాడాలని సూచించారు. వార్డులోని ఎస్ఒటిని పరిశీలించారు. నిరూపయోగంగా ఉన్న లేప్రోస్కోపిక్ మిషన్‌కు మానిటర్‌ను తక్షణమే అమర్చాలన్నారు. రూ.పది లక్షల విలువైన వేజల్ సీలర్ అనే డయాదర్మీ పరికరాన్ని మారమ్మతులు చేసి గైనకాలజీ విభాగానికి పంపించాలని చెప్పారు. కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌లు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒలు, వల్ఫేర్ అసిస్టెంట్లు

దురవిద్య అవకాశాలపై సమావేశం

ప్రజాశక్తి - క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరులోని మండల విద్యా వనరుల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (దూరవిద్యా విధానం) అడ్మిషన్లపై ఎంఇఒ-1 ఏకుల ప్రసాదరావు ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. 10వ తరగతి, ఇంటర్ చదువుకునే అవకాశం గురించి మండల వెల్ఫేర్ అస్టిస్టెంట్లకు వివరించారు. 14 ఏళు నిండిన వారు, బడి మధ్యలో మానేసిన వారు, 10వ తరగతి ఫెయిల్ అయిన వారు పదో తరగతి చదవొచ్చని చెప్పారు. పది పాసైన వారు, 15 ఏళ్ల నిండిన వారు ఇంటర్ మధ్యలో మానేసిన, ఫెయిల్ అయిన వారు ఇంటర్ చదివేందుకు అర్హులని చెప్పారు. ఈ మేరకు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 గణేష్, ఉటుకూరు పాఠశాల హెచ్‌ఎం ప్రభాకరరావు, ఏఈ సెంటర్ కో-ఆర్డినేటర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాసరెడ్డి

'రూ.22.85 కోట్లతో కేసానుపల్లిలో అభివృద్ధి'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని కేసానుపల్లి గ్రామ సచివాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ప్రభుత్వాస్పత్రులను ఆధునీకరించి, కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా తయారు చేశారన్నారు. పేదలకు ఏదైనా పెద్ద వ్యాధి అని శిబిరాల్లో నిర్ధారిస్తే ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రిఫర్ చేయాలని డాక్టర్లకు సూచించారు. కేసానుపల్లిని రూ.22.85 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ప్రతి గ్రామంలో హెల్త్ వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్యసేవలను ఇంటి ముందుకే తెచ్చామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఎం.శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి పి.చిట్టిబాబు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

14న మహిళా సమాఖ్య జిల్లా మహాసభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహిళా సాధికారిత, హక్కుల కోసం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని సిపిఐ కార్యాలయంలో 14న నిర్వహించే జిల్లా మహిళా సమాఖ్య మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్ కోరారు. ఈ మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సమావేశానికి ఎస్.దేవి అధ్యక్షత వహించగా మారుతివరప్రసాద్ మాట్లాడుతూ చట్ట సభలలో మహిళా రిజర్వేషన్ల కోసం మహిళలకు ఆస్తిలో సమాన హక్కుల కోసం, పురుషాధిక్యత ప్రపంచంలో మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు, హత్యలపై ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పోరాడుతోందన్నారు. మహిళా సమాఖ్య జిల్లా నాయకులు చెరుకుపల్లి నిర్మల మాట్లాడుతూ మద్యాన్ని పూర్తిగా నిషేదిస్తానని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు రాష్ట్రాన్ని మద్యంంద్రప్రదేశ్‌గా మార్చారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో మోడీ, జగన్ ప్రభుత్వాలను గద్దె దింపేందుకు మహిళాలోకం ముందుకు రావాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఆర్టీసీ బస్సు, ఆటోను ఢీ కొట్టిన సంఘటనలో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన సత్తెనపల్లి మండలం నందిగామ అడ్డ రోడ్డు సమీ పంలో గురువారం రాత్రి జరిగింది. గుడిపూడి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మందా నాగేశ్వరరావు (45) అక్కడికక్కడే మృతి చెందాడు. విజయవాడ నుండి పిడుగురాళ్ల వెళుతున్న ఆర్టీసీ బస్సు, సత్తెనపల్లి నుండి గుడిపూడి వెళుతున్న ఆటోను ఎదురుగా ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. సత్తెనపల్లి రూరల్ ఎస్ఐ అమినుద్దీన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో దాడి.. యువకుడు మృతి

ప్రజాశక్తి-గుంటూరు సిటీ

నగరం లోని పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి మద్యం మత్తులో ఇద్దరు స్నేహితులు ఒకరిపై ఒకరు దాడి చేసుకోగా జరిగిన ఘర్షణలో యువకుడు మృతి చెందాడు. మతి చెందిన యువకుడు నగరానికి చెందిన ఓంకార్ చారిగా పోలీసులు గుర్తించారు. శ్యామల నగర్ గేటు వద్ద ఉన్న ఒక బార్ లో గురువారం సాయంత్రం గొడవ జరిగిందని, ఆ గొడవ అక్కడితో ఆగలేదని, రైల్వే గేట్ సమీపంలో అర్ధరాత్రి సమయంలో మళ్లీ గొడవ జరిగినట్లు చెప్పారు. ఖాళీ బీరు సీసాతో యువకుడిని మరో యువకుడు పొడవగా అక్కడికక్కడే మృతి చెందినట్లు చుట్టుపక్కల వాళ్ళు చెప్పుకొచ్చారు. ఎస్సై తెలిపిన ప్రకారం వెంకటరమణ కాల నీలో నివాసముండే బండి

ఘటనా స్థలంలో మృతుడు ఓంకార్ చారి

కట్ల ఓంకార్ చారి(20) ని గుర్తుతెలియని వ్యక్తులు బీరు సీసాతో కడుపులో పొడిచినట్లు అతని తండ్రి శివశంకర్ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షల నిమిత్తం మృత దేహాన్ని జిజిహెచ్ కు తరలించారు.

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బూడిద మంగమ్మ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, మండల పరిషత్ బడ్జెట్,తాగునీరు, వైద్య,ఆరోగ్యం,గృహ నిర్మాణాలు పై సమీక్ష నిర్వహించారు. జడ్పిటిసి మల్లుస్వామి మాటాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించకుండా తప్పనిసరిగా సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. సమావేశంలో గురజాల డివిజనల్ డెవలప్మెంట్ అధికారి, మండల ప్రత్యేక అధికారి గ్రబు నాయక్ ,ఎం.పి.డి.ఓ సరోజినిదేవి , పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు, ఎం.పి.టి.సిలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుల సమావేశం

ప్రజాశక్తి - యడ్లపాడు

పాఠశాల ప్రగతి, విద్యార్థుల ఉన్నతిని కాంక్షించినపుడే బోధన వృత్తికి వన్నెవస్తుందని ఎంఈఓ 1,2 నాగరత్నం, ఎస్ అరుణ కుమారి చెప్పారు. మండలంలోని కొండవీడు యూపీ పాఠశాలలో గురువారం హెచ్ఎంల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనబడి నాడు-నేడు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించిన జాలాది ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయిని ఆలోకం లక్ష్మీతులసీ సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు గ్రహీత లక్ష్మీతులసీని సత్కరించారు. పాఠశాల హెచ్ఎం జి. శ్రీనివాస రావు, డైట్ లెక్చరర్స్, వివిధ పాఠశాలల హెచ్ ఎంలు జి.విజయ భారతి, సుగంధరావు, కేవి రామిరెడ్డి ఉన్నారు.

15న ప్రచార భేరి బహిరంగసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రచార భేరి కార్యక్రమం రెండో రోజు గురువారం నాడు శ్రీ లక్ష్మీ, శ్రీ దుర్గా కాలనీలో ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నన్నపనేని శివాజీ మాట్లాడుతూ నవంబర్ 15వ తేదీన విజయవాడలో జరిగే బహిరంగసభకు ప్రజలు వచ్చేలా వారిని చైతన్యపరుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై వినతి

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

పెదనందిపాడు, నాగులపాడు గ్రామాలలో గత వారం రోజుల నుంచి పంచాయితీ పంపుల వద్ద మంచినీళ్లు రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు, దసరా పండగ సమయంలో కూడా మంచినీళ్లు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు, పంచాయతీ ఆధ్వర్యంలోని నంది వాటర్ ప్లాంట్లకు తాళాలు వేసిన పరిస్థితి ఉంది, ఈ సమ స్యపై గురువారం సిపిఎం నాయకులు కె.వి.ఎస్. రావు, చుక్కా యానాదులు పెదనందిపాడు మండల తహశీల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.సంబంధిత అధికారులతో మాట్లాడి పైపులైను మరమ్మతు పనులను సాయంత్రంలోగా చేయించి నీరు సరఫరా చేస్తామని, తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

బియ్యం, దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

వెల్దుర్తి మడలం, వెల్దుర్తి గ్రామ ఎస్సీ కాలనీ లో బియ్యం, దుస్తులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వ హించిన కార్యక్రమంలో ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ గురజాల డివిజన్ సభ్యులు , వివేకానంద చారి టబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి, వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీహరి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.P. No. 38/2023

Between
ఓర్సు కనక శ్రీను ... పిటీషనర్
వర్సెస్
1. బత్తుల రామాంజనేయులు 2. నంద్యాల అంజి
3. శ్రీరామ్ సారథి 4. నందిపాటి శ్రీనివాసరెడ్డి
5. ఓర్సు శివ నాగరాజు 6. మావయ్యగారి శ్రీను
7. అఫీషియల్ రిసీవర్, గుంటూరు వారు
... రెస్పాండెంట్స్

వాది తరపు దాఖలు చేసిన మెమో

పై నెంబరు పిటీషన్‌ను పిటీషనర్ రెస్పాండెంట్స్‌పై దాఖలు చేయగా పై నెంబరు పిటీషన్ నందు పిటీషనర్‌కు ది. 10-11-2023న వాయిదా అయివున్నది. సదరు వాయిదారోజున రెస్పాండెంట్స్ శ్రీ కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు హాజరయి మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షంగా తీర్మానించెదరు.

వాయిదాతేది : 10-11-2023 ఇట్లు
బి.నాగిరెడ్డి,
డి.కిరణ్‌దాస్,
న్యాయవాదులు, గురజాల.

మహారాజు చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. నెం.1268/2023: ఐ.ఏ. నెం. 1269/2023
ఐ.ఏ.నెం.1270/2023 ఇన్
ఓ.ఎస్.నెంబర్ 243/ 2017

బిట్విన్‌జి
షేక్ అబ్దుల్లా తండ్రి ముస్తఫా, పురుషోత్తమ పట్నం..
....పిటిషనర్/వాది
మరియు
షేక్ మరియాంబి మరియు 1.2 ఇతరులు.
... రెస్పాండెంట్/ప్రతివాది
టు
ఆర్. 13: షేక్ ఆషా పర్వీన్, భర్త చిన్న బడేమయ్య., డోర్ నెంబర్..34-189., పురుషోత్తమ పట్నం., చిలకలూరిపేట. పల్నాడు జిల్లా.
... రెస్పాండెంట్/ ప్రతివాది

అనుమీరు పై దావాలో 13వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసు కొనక కాలయాపన చేయుచున్నారు. కావున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది 31..10..2023 వ తేదీన పై కేసు లో వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై మీకు గల అక్షయ పనులను తెలియజేసు కోవలెను. లేనిచో మీ పరోక్షమున పై దావాను తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేదీ: 31-10-2023
డి.వి.నాగరాజు,
న్యాయవాది,
చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 21,157
మిర్చి ఎగుమతి	: 20,262
మిర్చి నిల్వ	: 8,692

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 23,500
273	17,800 - 20,500
341	10,000 - 22,000
4884	13,000 - 22,500
నాన్ ఎసి	
తేజ	10,500 - 24,000
బడిగి	14,000 - 25,000
దేవనూరు డీలక్స్	19,000 - 23,400
తాలుకాయలు	6,000 -14,500
ఎసి	
334	12,000 - 23,500
నెం.5	18,000 - 22,000
273	14,000 - 14,000
341	15,000 - 21,000
తేజ	10,800 - 23,600
బడిగి	16,000 - 25,000
దేవనూరు డీలక్స్	20,000 - 21,000
తాలుకాయలు	6,500 -13,000

టిడిపి భేటి రసాభాసా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు తూర్పు నియోజకవర్గం సర్వ సభ్య సమావేశం గురువారం రసాభసాగా జరిగింది. అరండల్‌పేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, నియోజకవర్గం పార్టీ ఇన్‌ఛార్జి నసీర్ అహ్మద్ అనుచరుల ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. పార్టీ పదవుల విషయంలో తమకు అన్యాయం జరుతుందంటే తమకు అన్యాయం జరుగుతుందని ఇరు వర్గాలకు చెందిన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నశీర్, డేగల ప్రభాకర్‌కు మధ్య కొంత కాలంగా అంతర్గతంగా ఉన్న విభేదాలు సర్వ సభ్య సమావేశం వేదికగా బయటపడ్డాయి.

వేదికపైనే నాయకులు వాగ్వివాదానికి దిగారు. ఒక దశలో తోపులాట వరకు వెళ్లింది. ఓటర్ల జాబితా పరిశీలన విషయంలో తమకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని ప్రారంభం అయిన చర్చ వివాదానికి దారితీసింది. సంబంధం లేని యువకులు పార్టీ కార్యాలయానికి వచ్చి గొడవ చేయడం ఏమిటని

ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు దాసరి రాజామాస్టార్ డేగల అనుచరులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ నేతలు టిడిపి నాయకులకు, కార్యకర్తలకు సర్దిచెప్పి కూర్చోబెట్టారు. పార్టీ నాయకులు చిట్టాబత్తిన చిట్టిబాబు టిడిపి కార్పొరేటర్లు ముప్పవరపు భారతి, పోతురాజు సమత,యాల్లావుల అశోక్, టిడిపినాయకులు శ్రీను నాయక్, వేములకొండ శీను,కొత్తూరు వెంకట్, కేఎంపి హుస్సేన్, వజ్జా లక్ష్మి, ఆదామ్, మురళి, అప్రోజ్, నరేంద్ర, బాజీ మాస్టర్, మహంకాళి నరసింహారావు, గొల్ల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వరికి సంఘీభావ ర్యాలీ

నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి పోస్టర్లను ఆవిష్కరించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మహమ్మద్, రాష్ట్ర నాయకులు దాసరి రాజా మాస్టర్,చిట్టీ బాబు, నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆవిష్కరించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 50 రోజులుగా జైలులో ఉంచారని టిడిపి నాయకులు ఆరోపించారు. త్వరలో భువనేశ్వరి యాత్ర గుంటూరు జిల్లాకు వస్తుందన్నారు. చంద్రబాబు అరెస్టుతో మనస్తాపంతో మృతి చెందిన వారి కుటుంబసభ్యులను పరామర్శిస్తారని తెలి పారు. ఈ సందర్భంగా మహిళలు ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో టిడిపి నాయకులు కొనకళ్ళ సత్యం, రఫీ, జాగర్లమూడి శ్రీనివాసరావు, జమీర్, పద్మావతి, గుడిపల్లి వాణి, రెహమాత్, బత్తిన శంకర్, అన్వర్, మల్లంపూడి శ్రీనివాసరావు,యర్రగొపు నాగేశ్వరరావు, మహమ్మద్ హఫీజ్, చల్లా ఆంజనేయ ప్రసాద్, పోతురాజు చంద్రశేఖర్, సురే శీను, బ్రహ్మసాని శీను, షేక్ వహీద్, ఆనంద్, ఉస్మాన్, గాలి సతీష్, అన్వర్ తదితరులుపాల్గొన్నారు.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిప ల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
ఈ.పి.8/2023...ఇన్ ఓ.ఎస్.నం.141/2021

మధ్య
గణేష్ని కోటేశ్వరరావు ... వాది
V/s
గణేష్ హరిబాబు, తండ్రి వెంకటేశ్వర్లు, 45 సం॥లు, వ్యవసాయం, విశ్వబ్రాహ్మణ కాలనీ, పెదనందిపాడు రోడ్డు, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా ....ప్రతివాది

పై నెంబర్ గల దావాలో మీరు ప్రతి వాది/ జె.డి.ఆర్ అయి వున్నావు. శ్రీ కోర్టు వారి నుంచి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను ఉద్దేశ్య పూర్వకముగా మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కేసు తేదీ: 31.10.2023వ తేదీన వాయిదా ఉన్నదని తెలియ జేయడమైనది. కావున వాయిదా రోజున ఉదయం 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ చేసుకోవలసి నది. లేనిచో మీ పరోక్షమున వాయిదా తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేదీ: 31.10.2023
డి.వి.నాగరాజు,
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
OS No. 374/2020

Between
Sri Manukonda Lakshminarayana ..... Plaintiff
Vs
Sri Kanamarlapudi Chandra Sekhar, Proprietor of Sri Vasavi Fertilizers, Narasaraopet ... Defendant

To, ప్రతివాది
Sri Kanamarlapudi Chandra Sekhar, S/o Krishna Murthy, Proprietor of Sri Vasavi Fertilizers, Hindu, aged about 49 years, R/o Door No. 1-10-12, anjaneyaswamy Temple Street, Barampet, Narasaraopet Town & District (Old Guntur District).

పై నెంబరు ఓయస్.నెం. 374/2020 దావాలో ప్రతివాది అయిన మీరు పై కోర్టు నుండి అనేకమార్లు నోటీసులు/సమన్లు పంపిననూ మీరు ముట్టక / మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై దావాలో నోటీసులు/సమన్లు నిమిత్తం శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. వాయిదా 9-11-2023 వ తేదీ అయివున్నది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా 9-11-2023న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, మీ తరపు లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క వాదనకు అనుగుణంగా సమాధానము మరి ఏదేని కౌంటర్ క్లెయిమ్ వంటి ఆక్షేపణలను తెలుపుకో గలరు. లేనిచో మీ పరోక్షములో దావా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది : 09-11-2023 ఇట్లు
కొడాలి నాగేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

పైర్లను బెట్ట నుండి కాపాడుకోండిలా..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పైర్లను బెట్ట పరిస్థితులు నుండి కాపాడుకునేందుకు సూక్ష్మ పోషకాలు కలిగిన మందులను పిచికారీ చేయడం వలన కొంత మేర బెట్ట పరిస్థితులు ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని ఉద్యాన, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించారు. నరసరావుపేట మండలంలోని పమిడిమర్రులో పొలాలను వారు గురువారం పరిశీలించారు. ఉద్యాన శాస్త్రవేత్త రజని మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో నీటి సౌకర్యం లేని రైతులు మొక్కకు కావాల్సిన పోషకాలను పై పాటుగా పిచికారి చేయటం వల్ల మొక్కలకు కావాల్సిన పోషకాలు అంది ఎదుగుదల బాగుంటుందని చెప్పారు. దీనికి గాను క్యూబిక్ ఆసిడ్ 5 మిల్లీ లీటర్లను ఒక లీటర్ నీటికి 19-19-19 5 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయటం వలన మొక్కలు కొంత మేర బెట్ట పరిస్థితులు తట్టుకుంటాయని వివరించారు. జిల్లా ఉద్యాన శాఖాధికారి బిజె బెన్నీ

వరి పొలాలలను పరిశీలిస్తున్న అధికారులు,శాస్త్రవేత్తలు

మాట్లాడుతూ రైతులు డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకోవటం ద్వారా ఇలాంటి వర్షాభావ పరిస్థితుల నుండి తప్పించుకోవచ్చన్నారు. పంటలకు నీటి తడులు ఇచ్చేందుకు ఎక్కువ మొత్తంలో ఖర్చు పెట్టకుండా తక్కువ ఖర్చుతో సాగు చేయాలన్నారు. డిడిఎ శివకుమారి మాట్లాడుతూ పత్తి, కంది పంటలేసిన రైతులు మల్టీ కె లేదా 19-19-19 మరియు 14-0-35ను పిచికారీ చేయాలని చెప్పారు. వరి పంటను పరిశీలించి దోమ ఉధృతి ఎక్కువగా ఉండడం వల్ల పొలం ఎర్రబారి ఉండడం గమనించి ఇతోపిన్ ఫ్రాక్స్ 2 మిల్లీ లీటర్లను ఒక లీటర్ నీటికి లేదా ఇమైడా క్లోప్రైడ్ 0.6 మిల్లీ లీటర్లను ఒక లీటర్ నీటికి పిచికారీ చేయాలని చెప్పారు. వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ పి.మస్తానమ్మ మాట్లాడుతూ పమిడిమర్రులో ఈ-క్రాప్ నమోదు వివరాల జాబితాను సామాజిక తనిఖీ కోసం రైతు భరోసా కేంద్రంలో, సచివాలయంలో ప్రదర్శించినట్లు తెలిపారు. దీనిపై అభ్యంతరాలుంటే ఈ నెల 30వ తేదీలోపు రైతు భరోసా కేంద్రం లేదా గ్రామ ఉద్యాన మరియు సహాకులను కలిసి సరిచేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు, సర్పంచ్ డి.శ్రీనివాసరావు, నరసరావుపేట ఉద్యానశాఖ అధికారి నవీన్ కుమార్, గ్రామ ఉద్యాన సహాయకులు ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సిబ్బందిని వివరాలు అడుగుతున్న జెసి శ్యామ్‌ప్రసాద్

భూ రీసర్వేపై జెసి సమీక్ష

ప్రజాశక్తి - క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరులోని తహశీల్దార్ కార్యాలయాన్ని పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ గురువారం సందర్శించారు. ఊటుకూరు, విప్పర్ల, అనంతవరం, గరికపాడు, అందుకూరు, బాలెమర్రు గ్రామాలోల చేపట్టిన భూమి రీసర్వే పనులపై సమీక్షించారు. గడువులోగా పూర్తి చేయాలని తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ఆర్‌డిఒ బిఎల్ఎన్ రాజకుమారి, మండల సర్వేయర్ వై.చిరంజీవి, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

క్రోసూరులో రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి - క్రోసూరు

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెనింగ్ ఆధ్వర్యంలో క్రోసూరులోని జెడ్‌పి పాఠశాలలో శనివారం నిర్వహించే జాబ్‌మేళాను పెదకూరపాడు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. పదో తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, ఎంబిఎ చదివిన వారు ఈ జాబ్‌మేళాకు హాజరవ్వొచ్చని, ఉదయం 9 గంటల నుంచి రిజిస్ట్రేషన్, 10 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, హెటెరో డ్రగ్స్, స్కిల్ క్రాఫ్ట్, మదర్సన్ సుమీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, యొకోహమా, జయలక్ష్మీ ఆటోమోటివ్స్ తదితర కంపెనీలు హాజరవుతాయని పేర్కొన్నారు.

జాబితాను ఆర్‌బికెలో ప్రదర్శింపజేస్తున్న అధికారులు

ఈ-క్రాప్ ముసాయిదా జాబితాల ప్రదర్శన

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట నమోదు వివరాలను ఈ నెల 26 నుంచి 29 వరకు సామాజిక తనిఖీ కోసం ఈ-క్రాప్ ముసాయిదాను ప్రదర్శిస్తామని మండల వ్యవసాయాధికారి వి.వేణుగోపాల్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రోజులు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ముసాయిదా జాబితాలో రైతుల వివరాలను సిబ్బంది చదివి వినిపిస్తారన్నారు. రైతులందరూ ముసాయిదా జాబితాను పరిశీలించి అభ్యంతరాలుంటే సవరణ కోసం ఆర్‌బికెల్లో రాతపూర్వకంగా ఇవ్వాలని సూచించారు. తుది జాబితా ప్రదర్శన తర్వాత మార్పులు, చేర్పులు ఉండబోమని స్పష్టం చేశారు. మండలంలో ఖరీఫ్ 2023 సీజన్లో 15,445 ఎకరాల్లో పంటలు సాగైనట్లు చెప్పారు.

సిపిఎం అభిమాని శ్రీహరిబాబు కన్నుమూత

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని పండరిపురం 8వ లైనులో నివాసం ఉండే సిపిఎం అభిమాని, విశ్రాంత అధ్యాపకులు జంపని శ్రీహరిబాబు (72) బుధవారం రాత్రి తన నివాసంలో మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. అంత్యక్రియలు శుక్రవారం మధ్యాహ్నం నిర్వహిస్తామని కుటుంబీకులు తెలిపారు. గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పాలపర్రుకు చెందిన శ్రీహరిబాబు చిలకలూరిపేటలో స్థిరపడ్డారు. శ్రీహరిబాబు భౌతికకాయాన్ని గురువారం చికలూరిపేటలోని ఆయన నివాసంలో పలువురు సిపిఎం నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు బి.శంకరరావు మాట్లాడుతూ శ్రీహరిబాబు కుటుంబం దాదాపు 30 ఏళ్లుగా వామపక్ష ఉద్యమంలో పని చేసిందని, పెదనందిపాడులో తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం నిర్మాణం, పాలపర్రులో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీహరిబాబు ఎంతో సహాయ సహకారాలు అందించారని చెప్పారు. జన విజ్ఞాన వేదికలో ప్రారంభం నుంచి పని చేశారన్నారు. శ్రీహరిబాబు పని చేసిన కళాశాలల్లో తాగునీరు, తరగతుల నిర్మాణానికీ సహకరించారని తెలిపారు. జీవితాంతం సిపిఎంకు మద్దతుదారుగా ఉన్నారన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, పెదనందిపాడు మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు, నాయకులు టి.ప్రతాప్‌రెడ్డి, ఎన్.కాళిదాసు, కె.శ్రీనివాసరెడ్డి, ఎవి శివయ్య, డి.బుచ్చిబాబు, వివికె సురేష్, ఎం.రవీంద్రబాబు, పి.సుబ్బారావు, ఎం.ఉపేంద్ర, జె.రామారావు, ఆర్.కోటేశ్వరరావు తదితరులున్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ సంతాపం తెలిపారు. శ్రీహరిబాబు కుటుంబానికి పలువురు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నివాలులర్పిస్తున్న సిపిఎం నాయకులు, శ్రీహరిబాబు (ఫైల్, ఇన్‌సెట్)

ఉషారాణి కుటుంబానికి సిఐటియు పరామర్శ

ప్రజాశక్తి - మాచర్ల

అంగన్‌వాడి యూనియన్ నాయకురాలు ఉషారాణి భర్త బోనిగె విజయ్‌కుమార్ అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. భౌతిక కాయాన్ని సిఐటియు నాయకులు బి.మహేష్, వెంకటరత్నం, సురేష్, వి.వెంకటరావులు సందర్శించి నివాళులర్పించారు. ఉషారాణి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విజయ్‌కుమార్ చాల కాలంగా విద్యావనరుల శాఖ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పని చేసి ఇటీవల రిటైర్ అయ్యారు. మృతుని కుటుంబాన్ని ఎంఇఒ వి.నాగయ్య, ఉపాధ్యాయులు పరామర్శించారు.

డ్రిప్ ఇరిగేషన్‌కు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - రెంటచింతల

డ్రిప్ ఇరిగేషన్ పథకానికి రైతు భరోసా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రైతులకు పల్నాడు జిల్లా డిడిఒ, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మహాలక్ష్మి సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐదెకరాల్లోపు పొలం ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీ, 5 ఎకరాల కంటే ఎక్కువ ఉన్నవారికి 45 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, వన్ బి, ఫీల్డ్ మ్యాపు, బ్యాంకు ఖాతా పుస్తకాన్ని దరఖాస్తుతో జత చేయాలని చెప్పారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బోయపాటి బ్రహ్మారెడ్డి, ఉపాధి హామీ ఎపిఒ జయచంద్ర పాల్గొన్నారు.

చేయని కాంట్రాక్టర్లకు పనులెందుకు?

- సమావేశంలో నిలదీసిన కౌన్సిలర్లు
- రూ.30 లక్షల పనులు చేయలేదని విమర్శ
- విద్యుత్, పారిశుద్ధ్య సమస్యల ప్రస్తావన

ప్రజాశక్తి - వినుకొండ

టెండర్ల ద్వారా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు కనబడడం లేదని, అటువంటి వారికి వార్డుల్లో అభివృద్ధి పనుల కేటాయింపు ఎందుకని 26వ వార్డు కౌన్సిలర్ గంట కాలేషా ప్రశ్నించారు. వినుకొండ పురపాలక సంఘం సాధారణ సమావేశం గురువారం చైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఎజెండాలోని 29 అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గంటా కాలేషా మాట్లాడుతూ తమ వార్డులో ఇప్పటి వరకు రూ.38 లక్షల వర్కులు పెట్టగా రూ.8 లక్షల పనులే జరిగాయని, కాంట్రాక్టర్ ఎవరికి కనపడలేదని అన్నారు. అధికారికంగా టెండర్ ప్రక్రియ ద్వారా పనులు పొందే కాంట్రాక్టర్ ఒకరు కాగా మరొకరు పనులు చేయటం ఏమిటని ప్రశ్నించారు. పనులు చేసే వారికే వాటిని కేటాయించాలని కోరారు. దీనికి కమిషనర్ వెంకయ్య స్పందిస్తూ పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. 19వ వార్డు కౌన్సిలర్ బాష, 4వ వార్డు కౌన్సిలర్ హిమబిందు, 8వ వార్డు కౌన్సిలర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ వార్డుల్లో లో వోల్టేజీ సమస్య ఉందని, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. బ్రిటిష్ కాలంలో వేసిన ఐరన్ పోల్స్‌ను తొలగించి సిమెంట్ పోలీసు వేయాలన్నారు. 5వ వార్డు కౌన్సిలర్ అంజనీదేవి, 7వవ వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ తమ వార్డుల్లో డ్రెయినేజీ సమస్య నెలకొందని, కుళాయిల్లో మురుగునీరు వస్తోందని, నివాస స్థలాల్లో గడ్డి పెరిగి పాములు సంచరిస్తున్నాయని చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులను చైర్మన్ ఆదేశించారు. పట్టణంలో జరుగుతున్న భూ రీసర్వేకు అందరూ సహకరించాలని కమిషనర్ కోరారు. ఖాళీ స్థలాలు, గృహాల పూర్తి వివరాలను వెబ్‌ల్యాండ్ ద్వారా నమోదు చేయనున్నట్లు చెప్పారు. రీ సర్వే బృందానికి ప్రజలు వారి ఆస్తి డాక్యుమెంట్, ఆధార్, ఫోటోలు ఇవ్వాలని కోరారు.

పొలాలకు ముంపు ప్రమాదం

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని సాతులూరు రైల్ గేట్ నంబర్ 290 వద్ద డ్రెయిన్ మీద గేట్‌మెన్ గది నిర్మించి డ్రెయిన్‌ను పూడ్చి వేయించిన కారణంగా సాతులూరు - బుక్కపురం డొంక వరద కాల్వ నీటితో కొట్టుకు పోయే పరిస్థితి ఏర్పడింది. దీంతోపాటు నీరు ఎక్కువగా వచ్చినప్పుడు సమీప పొలాలు ముంపుబారిన పడే ప్రమాదం ఏర్పడింది. డ్రెయిన్‌కు అడ్డుగా ఉన్న గోడను తొలగించి వరద నీరు సాఫీగా ప్రవహించేలా చూడాలని రైల్వే అధికారులను టిడిపి మండల అధ్యక్షులు బి.సత్యనారాయణ కోరుతున్నారు.

కంద రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

పంట పొలాలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కందపంట వేసిన రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. గురువారం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి లో రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన కంద పొలాలను పరిశీలించారు. పలువురు రైతులు కంద పంటకు పండు తెగులు రావడం వలన నష్టపోయామని రైతు సంఘం నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జొన్నా శివ శంకరరావు మాట్లాడుతూ వాణిజ్య పంటలలో కంద పంటకు పెట్టుబడి భారీగా అవుతుందని అన్నారు. ఒక్కో ఎకరానికి గతంలో 100 పుట్లు వరకు దిగుబడి సాధించేదని, ప్రస్తుతం పండు తెగులు రావడం వలన 30 పుట్లు కంటే దిగుబడి రావటం లేదని అన్నారు. కంద విత్తనం ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చి, పొలంలో నాటి, పెట్టుబడులు పెట్టి, రైతు చేతికి పంట వచ్చే నాటికి మొత్తం పెట్టుబడి ఖర్చు మూడు లక్షల వరకు అవుతుందని అన్నారు. కానీ పండు తెగులు రావడం వలన కంద దుంప దిగుబడి సాధించక, పొలంలోనే కాండం ఎండిపోయి, రైతుకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఒక్కో ఎకరానికి లక్ష రూపాయలు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. తక్షణమే వ్యవసాయ అధికారులు కంద పంటకు సోకిన పండు తెగులు నివారణ చర్యల పై రైతులకు అవగాహన కల్పించాలని, నష్టపోయిన కందపంట రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, అమ్మిశెట్టి రంగారావు, రాజధాని రైతు సంఘం నాయకులు వీరాస్వామి పాల్గొన్నారు.

కుంచనపల్లి లో పండు తెగులు సోకిన కంద పంట

పంటను చూపుతున్న రైతు సంఘం నాయకులు, రైతులు

మాట్లాడుతున్న జిల్లా ప్రజారవాణా అధికారి రవికాంత్

కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక ఎన్‌టిఆర్ బస్టాండ్‌లోని ఎపిఎస్ ఆర్‌టిసి కార్గో, కొరియర్ పార్సిల్ సర్వీసులో 'డోర్ డెలివరీ మాసోత్సవాలు' గురువారం ప్రారంభం అయ్యాయి. నవంబర్ 25 వరకూ ఈ మాసోత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజారవాణా అధికారి రవికాంత్ మాట్లాడుతూ పార్సిల్స్‌ను డోర్ డెలివరీ చేసేందుకు ప్రయాణికులకు, వ్యాపారులకు, వినియోగదారులకు మరింత అవగాహన కల్పించాలని సిబ్బందిని కోరారు. కార్గో, కొరియర్ పార్సిల్స్ డోర్ డెలివరీ బుకింగ్స్ పెంచేందుకు మరింతగా కృషి చేయాలన్నారు. డోర్ డెలివరీ మాసోత్సవాల సందర్భంగా కార్తీక మాసం, దీపావళి పండుగలకు బహుమతులను కుటుంబ సభ్యులకు, బంధువులకు, స్నేహితులకు పంపి, ప్రతి ఒక్కరూ కనీసం 5 పార్సిల్స్‌గానీ, కార్గో కొరియర్లను బుక్ చేసి అత్యధిక డోర్ డెలివరీ బుకింగ్స్‌ను పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు 1, 2 డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

తాడేపల్లిలో జామిన్ పత్రాలు ఇవ్వడం లేదు

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి జోనల్ కార్యాలయంలో గత రెండు సంవత్సరాల నుంచి జామిన్ పత్రాలు ఇవ్వడంలేదు. కార్పొరేషన్ అయితే అదనపు సౌకర్యాలు మీ ముంగిటకు వస్తాయని ప్రచారం చేసిన పాలక పార్టీల ప్రచారం ఓ పక్క... ఉన్న సౌకర్యాలకే కోత పడుతున్న పరిస్థితిని మరోపక్క ప్రజలు చూస్తున్నారు. పట్టణంలో నీకు ఇంత విలువ గల ఆస్తి ఉందని సర్టిఫికెట్ ఇవ్వమంటే ఇవ్వమంటున్నారు. అసలు జామిన్ పత్రాలు ఇచ్చే పద్ధతిని ఎత్తివేసామంటున్నారు అధికారులు. ఈ ప్రాంతంలో నిత్యం ప్రజా సమస్యల మీద ఏదో ఒక కార్యక్రమం జరుగుతూనే ఉంటాయి. ఇటీవల సిపిఎం నాయకులు సిఎం జగన్ ఇంటి సమీపంలోని బకింగ్ హోమ్ కాలువపై డబుల్ లైన్ బ్రిడ్జి నిర్మించాలని ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. వేలాది ప్రజల ఇబ్బం దులతో ముడిపడి ఉన్న సమస్య పరిష్కారం చేయమని కోరడమే పోలీసులకు నేరం అయిపోయింది. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. రెండు సంవత్సరాల నుంచి కోర్టు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. 27వ తేదీ శుక్రవారం కేసు వాయిదా ఉంది. అందుకు జామిన్ కోసం వెళ్తే ఇవ్వలేమని తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం అధికారులు చెబుతున్నారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ ఉన్నత అధికారులను కలిస్తే జామిన్‌లు ఇవ్వడం ఎత్తివేశామని సమాధానం చెబుతున్నారు. క్యాష్ బెయిల్ పెట్టుకోమని ఉచిత సలహా ఇస్తున్నారు. క్యాష్ బెయిల్‌కు రూ.50 నుంచి 60 వేలు కోర్టులో చెల్లించాల్సి ఉంటుంది. ప్రజా సమస్యలపై పని చేసే వారికి అంత నగదు ఎక్కడ నుంచి వస్తుంది. అధికారులు ఆలోచించి తాడేపల్లి జోనల్ కార్యాలయంలో జామిన్ పత్రాలు జారీ చేసే విధానాన్ని అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అంగన్‌వాడీలు పోరాటానికి సిద్ధం కావాలి

యూనియన్ జిల్లా మహాసభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజి

నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎవిఎస్ కుమారి, పి.దీప్తి మనోజ

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక పోరాటానికి సన్నద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ పిలుపునిచ్చారు. ఎన్. రమాసుష్మ అధ్యక్షతన పాత గుంటూరు సిఐటియు కార్యాలయంలో జరిగిన ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) గుంటూరు జిల్లా మహాసభను ప్రారంభిస్తూ ఆయన ప్రసంగించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కిందని, వాటి అమలు కోసం ప్రశ్నిస్తున్న అంగన్వాడీల గొంతు నొక్కేందుకు నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం స్నేహపూర్వకంగా వ్యవహరిస్తుందని జగన్ ఎన్నికల ముందు హామీ ఇచ్చారని , గెలిచాక అంగన్వాడీలను శత్రువులుగా భావించి వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ కంటే అదనంగా జీతాలు ఇస్తామన్న వాగ్దానమూ అమలు చేయలేదని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వట్లేదని, పైగా ఈ ప్రభుత్వ హయాంలోనే అంగన్వాడీలు పొందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటినీ అంగన్వాడీలకు వర్తించకుండా రద్దు చేసిందన్నారు. ఇంతటి దుర్మార్గం గతంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ మాట్లాడుతూ గత రెండేళ్లకు పైగా అంగన్వాడీల డిమాండ్ల పరిష్కారానికి పోరాడుతున్నా ప్రభుత్వం స్పందించకపోగా, కనీసమైన నిరసన తెలియజేసేందుకు కూడా అనుమతులు ఇవ్వట్లేదని, అరెస్టులకు పూనుకోవడం ప్రజాస్వామ్యం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు విధి నిర్వహణలో అవసరమైన యాప్‌లకు వినియోగించుకునేందుకు ఉపయోగపడటం లేదని గర్భిణీలు, బాలింతలను ఎఫ్‌ఆర్సి చేసేందుకు అనుకూలంగా లేదని పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా ప్రభుత్వ ధోరణి చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా ఉందన్నారు. అంగన్వాడీల డిమాండ్ల పరిష్కారం కోసం నిరవధిక సమ్మెకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు అన్ని మండలాలలో పోరాట సన్నాహక సదస్సులు జరపాలని తీర్మానించారు.

మాట్లాడుతున్న వై నేతాజీ

నూతన జిల్లా కమిటీ ఎన్నిక

మహాసభలో గౌరవాధ్యక్షులుగా వై నేతాజీ, అధ్యక్షులుగా ఏవిఎన్ కుమారి, ప్రధాన కార్యదర్శిగా పి.దీప్తి మనోజ, కోశాధికారిగా కె.పద్మ, ఉపాధ్యక్షులుగా ఎన్.వి.సుకన్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎం.ధనలక్ష్మి, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులుగా కమిటీ సభ్యులుగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా కోరారు. గురువారం నగరంపాలెంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్ ఋణాలు గత 6 నెలలు నుండి నేటి వరకూ చెల్లించలేదన్నారు. అలాగే సరెండర్ లీవ్ బకాయిలు గత రెండు సంవత్సరముల నుండి చెల్లించలేదని, ఉద్యోగులు దాచుకున్న ఎపిజిఎల్ఐ బాండ్లు మెచ్యూరిటీ అయినా ఇప్పటి వరకూ ఉద్యోగులకు చెల్లించలేదన్నారు.జిల్లా అధ్యక్షులు చాంద్ బాష ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బులు సరెండర్ లీవ్ బిల్లులు, ఎపిజిఎల్ఐ మెచ్యూరిటీ డబ్బులు ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ హుస్సేన్ ఖాన్, సంయుక్త కార్యదర్శి యల్. భరత్‌కుమార్, నగర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చాంద్‌బాషా


వారణాసి సూర్య కుమారికి సాహితీ పురస్కారం

29న భవానీదేవి సాహితీ స్వర్ణోత్సవ ప్రచురణల ఆవిష్కరణ సభ

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి, సాహితీ భారతి, డాక్టర్ చిల్లర భవాని దేవి సాహితీ స్వర్ణోత్సవ ప్రచురణల ఆవిష్కరణ సభ ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్, వెంకటేశ్వర స్వామి దేవస్థానలం అన్నమయ్య గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, ఎస్ఎం సుభాని ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ వెలుఓలు నాగ రాజ్యలక్ష్మి సభకు అధ్యక్షత వహిస్తారని 'చివరివలస' కథా సంపుటి, 'మరోచరిత్ర' నవల ప్రముఖ సాహిత్య వేత్త సోమేపల్లి వెంకటసుబ్బయ్య ఆవిష్కరిస్తారని, ముఖ్యఅతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పాల్గొంటారని చెప్పారు. చివరివలస కథా సంపుటి, మరోచరిత్ర నవల పుస్తకాలను ప్రముఖ రచయిత్రులు గోటేటి లలితా శేఖర్, కుందుర్తి పద్మజ ఆవిష్కరణ చేస్తారన్నారు. ఇదే సభలో కీర్తిశేషులు కోటంరాజు సత్యనారాయణ శర్మ దంపతుల 'సాహితీ పురస్కార' ప్రధానం వారణాసి సూర్య కుమారికి అందజేస్తారని తెలిపారు. నగరంలోని సాహిత్యాభిమానులు, రచయితలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ-క్రాప్ జాబితా పరిశీలిస్తున్న ఎ.ఒ

గ్రామసభల ద్వారా ఈ-క్రాప్ నమోదులో సవరణలు

ప్రజాశక్తి - మేడికొండూరు

రైతులు తాము సాగు చేస్తున్న పంట 2023 ఈ-క్రాప్ నమోదులో సవరణలు ఏమైనా ఉంటే గ్రామ సభల్లో సరి చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మన్నవ నాగరాజు అన్నారు. మండల కేంద్రమైన మేడికొండూరు ఆర్‌బికెలో గురువారం ఈ క్రాప్ నమోదు జాబితా పై గ్రామసభ నిర్వహించారు. తొలుత గ్రామంలోని రైతులు ఈ క్రాప్ నమోదు జాబితాలో తమ పేర్ల వివరాలు తెలుసుకున్నారు. పంట పొలం విస్తీర్ణము సాగవుతున్న పంటలకు సంబంధించి సవరణలకు సంబంధించి అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే గ్రామసభల్లో వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి రైతులు తీసుకురావాలని ఏవో నాగరాజు సూచించారు. ఈ అవకాశం ఆయా గ్రామాలలోని ఆర్‌బికె కేంద్రాలలో మూడు రోజులు అందుబాటులో ఉంటాయని, వాటిని కౌలు రైతులు, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్రాపు నమోదయి ఉంటే, ప్రకృతి వైపరిత్యాలకు పంటలు నష్టపోయినట్లయితే వాటికి సంబంధించిన ఇన్సూరెన్స్ ప్రభుత్వం ద్వారా రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు రైతులు కౌలు రైతులు ఆర్ బి కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యుద్ధంపై ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

పాలస్తీనా, గాజా ప్రజలపై ఇజ్రాయిల్ ప్రభుత్వం చేస్తున్న యుద్ధ మారణకాండపై ఐక్యరాజ్యసమితి తక్షణమే జోక్యం చేసుకొని, యుద్ధ విరమణకు చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల కార్మిక సమాఖ్య నగర కార్యదర్శి ఎన్.పోతురాజు డిమాండ్ చేశారు. ప్రగతిశీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక నల్లచెరువు కమ్యూనిస్టు బొమ్మల సెంటర్లో పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ ఇజ్రాయిల్‌పై హమాస్ చేసిన దాడులకు ప్రతీకారంగా ఆ దేశ ప్రధాని నెతన్యాహు పాలస్తీనా ప్రజలపై వందల కొలది రాకెట్ దాడులు చేసి విధ్వంసం సృష్టించి నిరాయుధులైన వేలాదిమంది పౌరులను, పసిపిల్లలను, మహిళలను, వృద్ధులను చంపటం అంతర్జాతీయ యుద్ధ నియమాలకు వ్యతిరేకమన్నారు. కెఎన్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.కృష్ణ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదులు తన ఆయుధాల వ్యాపారం కోసం రెండు దేశాల మధ్య చిచ్చుపెట్టి ఇజ్రాయిల్ దేశానికి ఆయుధాలు అందించి తన చెప్పు చేతల్లో ఉంచుకొని పాలస్తీనా భూభాగాలు ఉన్న చమురు నిల్వలను సొంతం చేసుకునే కుట్రలో భాగంగానే ఈ దాడులు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బి.కోటేశ్వరరావు, కె.విల్సన్, షేక్.ఖాజావలి, ఎన్.నీలాంబరం పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

రీ-సర్వే పనుల పరిశీలన

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలో రీ- సర్వే పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పరిశీలించారు. గురువారం తహ శీల్దార్ కార్యాలయానికి వెళ్లి కార్యాలయంలో జరుగు తున్న పనులను పరిశీలించారు. రీ – సర్వే పనులు జరుగు తున్న తీరును రెవెన్యూ అధికారులును అడిగి తెలుసు కున్నారు. రీ సర్వే పనులతో పాటు 167 ఎజి పనులు, మ్యుటేషన్ కరెక్షన్ పనులు, ఫీల్డ్ లెవల్ స్టేటస్ ను అడిగి తెలుసుకున్నారు. సత్వరం, సర్వే పనులను పూర్తి చేయాలని సర్వే సిబ్బందికి సూచించారు. సర్వే పనులను ఆర్డీవో రాజ కుమారి, రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారు లకు సూచించారు. రీ-సర్వే పనులకు సంబంధించి స్టేటస్ వివరాలను సంబంధిత సిబ్బంది ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజ కుమారి, తహశీల్దార్, మండల సర్వేయర్, సర్వే సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-రాజుపాలెం

మండలంలోని రెడ్డిగూడెం, చౌటు పాపాయి పాలెంలో జరుగుతున్న పనులను జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఆర్‌డిఒతో కలిసి పరిశీలించారు. మూడు గ్రామాలకు సంబంధించి ఫీల్డ్ లెవల్ రిపోర్ట్ తయారు చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న నివేదికలను, వెంటనే పరిశీలించాలని రెవిన్యూ శాఖకు సూచించారు. రాజుపాలెం మండలంలో దీర్ఘకాలిక సమస్యలు, పెండింగ్ సమస్యలకు పరిష్కారమార్గం చూపించాలని సత్తెనపల్లి ఆర్డిఒను ఆదేశించారు.

బెల్లంకొండ తహశీల్దార్ కార్యాలయంలో..

75 త్యాళ్ళూరు జెడ్‌పి పాఠశాలకు ప్రశంసలు

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు జాతీయ స్థాయిలో నీతిఆయోగ్ నుండి ప్రశంసలు గురువారం పొందింది. ఇటీవల దేశవ్యాప్తంగా వినూత్న మరియు సృజనాత్మక కార్యక్రమాలు, వివిధ వర్క్ షాపుల నిర్వహిస్తున్న 251 అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ప్రశంసిస్తూ పాఠశాలల లిస్టును ప్రకటించారు. వాటిలో 75 త్యాళ్ళూరు హైస్కూల్ ఉండటం విశేషం.ఈ సందర్భంగా అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇంఛార్జ్ కె.వి సుబ్బారావు, వారి బృందాన్ని ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి, పిసి చైర్మన్ జి.శ్రీనివాస రెడ్డి అభినందించారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోండి

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని అందుగల కొత్తపాలెం గ్రామంలో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలిన బాధ్యత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. అగ్ని ప్రమాద బాధితులను గురువారం ఆయన పరామర్శించారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ద్వారా ప్రమాద బాధితులు వేల్పుల లక్ష్మయ్య, బిందె పేదగాలయ, మూర్తయ్య, తెల్ల మేకల గురవయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అగ్నిమాద బాధితులకు ప్రభుత్వం వెంటనే నివాస గృహాలు నిర్మించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కర్నాటి వెంకటరెడ్డి ,చిరంజీవి, ఖాసీం, చల్ల ప్రసాద్, ఎంపీటీసీ కామసాని పోలయ్య పాల్గొన్నారు.

గాదె వెంకటేశ్వర్లు వ్యాఖ్యలపై ఖండన

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

జనసేన పార్టీలో ఎటువంటి పదవులు ఆశించకుండా నిస్వార్ధంగా బొర్ర వెంకట అప్పారావు పనిచేస్తున్నారని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు అన్నారు. సత్తెనపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో గురు వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిం చారు. నిస్వార్ధంగా ఎటువంటి పదవులు ఆశించకుండా క్రమశిక్షణతో జనసేనలో కొనసాగుతూ, పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పలు కార్యక్రమాలు చేపట్టిన వెంకట అప్పారావు, వైసిపికి అనుకూలంగా ఉన్నారనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలానే నాలుగు మండలాల కన్వీనర్లను రెండు మూడు రోజుల్లో తొలగిసామంటూ వెంటేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసు కోవాలన్నారు. పార్టీ పిలుపుమేరకు కార్యక్రమాలు చేపట్టే నాలుగు మండలాల అధ్యక్షులు, ఏడవ వార్డు కౌన్సిలర్ గురించి ఇలా మాట్లాడటం తప్పన్నారు.

ఆర్ అండ్ బి రహదారుల పరిశీలన

ప్రజాశక్తి - రెంటచింతల

ఫుల్ డెత్ రిక్లమేషన్ అనే నూతన టెక్నాలజీతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రహదారులను పంచాయతి రాజ్ స్పెషల్ ప్రాజెక్ట్ డిఇ ఎన్.సంపత్‌కుమార్ పరిశీలించారు. గురువారం మాడుగుల రోడ్డును పరిశీ లించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిఎంజిఎస్‌వై పథకం కింద మండలంలో రెండు రోడ్ల నిర్మాణానికి రూ.5 కోట్ల 75 లక్షలు మంజూరయ్యాయని, ఆన్లైన్ ద్వారా టెండర్లను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు మండలంలో తుమ్మరకోట నుంచి జమ్మలమడక వరకు 5 కిలోమీటర్ల గాను రూ.3 కోట్ల 29 లక్షలు,రెంటాల నుంచి మాడుగుల వరకు 2.80 కిలోమీటర్ల గాను ఒక రూ.కోటి 86 లక్షల 60 వేలు, విడుదలైనట్లు చెప్పారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పదేళ్లపాటు వాటి బాగోగులు చూడాల్సి ఉంటుందని అన్నారు. ఆయన వెంట ఎఇలు సత్యనారాయణ, హనుమంతరావు ఉన్నారు.

రహదారిని పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ స్పెషల్ ప్రాజెక్ట్ డిఇ సంపత్ కుమార్

ఈ-క్రాప్ నమోదుపై సామాజిక తనిఖీలు

ప్రజాశక్తి-ఈపూరు

ఈ-క్రాప్‌లో నమోదు చేసిన పంటల వివరాల ముసాయిదా జాబితాలను సామాజిక తనిఖీల కోసం మండలం లోని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తున్నట్లు ఎఒ రామారావు చెప్పారు. మండలంలోని కొండ్రముట్ల ఆర్‌బికెలో ఈ-క్రాప్ జాబితాను ఏవో గురువారం ప్రదర్శించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక తనిఖీ కోసం ఈ-క్రాప్ జాబితాను 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు ప్రద ర్శిస్తామని చెప్పారు. ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వ హించి ముసాయిదా జాబితాలోని రైతుల వివరాలను వ్యవ సాయ, ఉద్యాన సహాయకులు చదివి వినిపిస్తారని చెప్పారు. రైతులు ముసాయిదా జాబితాను పరిశీలించి అభ్యంతరాలు ఉంటే సవరణ కోసం ఆర్‌బికెలలోని సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఇది ఆఖరి అవకాశంగా రైతులు భావించాలని, తుది జాబితా ప్రదర్శన తర్వాత ఎటు వంటి మార్పులు చేర్పులకు అవకాశం ఉండదని చెప్పారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలం పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాప్ నమోదు ముసాయిదా జాబితాను ప్రదర్శనకు ఉంచినట్లు యడ్లపాడు మండల వ్యవసాయ శాఖాధికారి సిహెచ్ సరిత తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ 2023-24 ఖరీఫ్ సీజన్‌లో మండలం పరిధిలో వివిధ రకాల పంటలు సాగు చేసిన వివరాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి 10,0021 ఎకరాల గుర్తించి ఈ-క్రాప్ నమోదు చేసినట్లు వెల్లడించారు. సామాజిక తనిఖీల్లో భాగంగా ఈ-క్రాప్‌లో నమోదైన ఆయా వివరాలను ఆర్‌బీకేల వద్ద అందుబాబులో ఉంచినట్లు చెప్పారు. 26 నుంచి 29వ తేదీ వరకు ఆయా బోర్డులపై ప్రదర్శనకు ఉంచు తున్నట్లు చెప్పారు. అనంతరం సదరు ముసాయిదా జాబితాలను గ్రామ సభలను నిర్వహించి బహిరంగంగా చదివి వినిపిస్తున్నట్లు చెప్పారు.

మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి మృతి

ప్రజాశక్తి-రొంపిచర్ల

స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ , వైసిపి సీనియర్ నాయకులు గెల్లి సుబ్బారెడ్డి గురువారం తన స్వగృహంలో గుండె పోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతి వైసిపికి తీరని లోటు అని అన్నారు. యార్డ్ చైర్మన్‌గా, రైతులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కూడా పార్టీలకు అతీ తంగా రైతు సమస్యలపై పోరాడిన ఘనత ఆయనదేనని అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు వై. చెంచయ్య కూడా నివాళులర్పించారు. సుబ్బారెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపిఎం రొంపిచర్ల శాఖ నాయకులు సరికొండ వెంకటేశ్వరరాజు, మండల కౌలు రైతు సంఘం నాయకులు బండారుపల్లి నాగేశ్వరరావు, ప్రజా వైద్యశాల డాక్టర్ నుసుం భాస్కర్ రెడ్డి, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ. మారుతి వర ప్రసాద్, సిపిఐ పల్నాడు జిల్లా నాయకులు కాసా రాం బాబు, వై. వెంకట్, చక్ర వరం సత్యనారాయణ రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల రామకృష్ణ, తదితరులు ఉన్నారు. సుబ్బారెడ్డిన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సుబ్బారెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

వినుకొండలో 'గడపగడపకు మన ప్రభుత్వం '

ప్రజాశక్తి - వినుకొండ

గడప గడపకు మన ప్రభుత్వం 180వ రోజులో భాగంగా గురువారం వినుకొండ పట్టణంలోని ఓబయ్య కాలనీ సచివాలయం పరిధిలోని 23 వార్డు (కోటనాల్స బజార్) ఈ కార్యక్రమం నిర్వహించారు. నిర్వహించగా ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు హాజరయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉన్న పేద వాళ్లందరికీ కేటాయింపుతో పాటు జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణం చేపట్టామని, పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు చెపాపరు. ఎన్‌ఎస్పి స్థలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గాబ్రియల్, వైసీపీ నాయకులు పిఎస్ కాన్, కౌన్సిలర్ షకీలా, నన్నేసా, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసానుపల్లిలో 'ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి - నరసరావుపేట

పేదల ఆరోగ్య రక్షణే ప్రథమ లక్ష్యంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు .కేసానుపల్లి గ్రామ సచివాలయం ఆవరణలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. పేదలకు అందిస్తున్న వైద్య సేవలు, వైద్యపరీక్షలు గురించి వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్యపరీక్షల కోసం వచ్చిన పేషెంట్లను పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ అద్భుతమైన వైద్య సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. కేసానుపల్లిలో సంక్షేమం, అభివృద్ధి ద్వారా రూ.22.85 కోట్లతో గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు.

మానవ అక్రమరవాణాకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-పెదకూరపాడు

మానవ అక్రమరవాణాకు పాల్పడితే చర్యలు ఉంటాయని చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ కే చిన్న కోటేశ్వరరావు అన్నారు. గురువారం పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం, బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం, విద్యకు దూరం చేయడం వంటి తదితర అంశాల గురించి వివరించారు.ఈ సందర్భంగా 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి ,ఆ నెంబర్‌కు ఫోన్ చేసే విధానాన్ని వివరించారు. ఎహెచ్‌టియు ఎస్ఐ అల్లూరిరెడ్డి మాట్లాడుతూ దిశా,నిర్భయ, ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ, పిడి నాగరాజు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
శుక్రవారం 27 అక్టోబర్ 2023

మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

మాదక ద్రవ్యాలు-సోషల్ మీడియా దుర్వినియోగం నిర్వహించిన వర్క్‌షాపులో మాట్లాడుతున్న వక్త, హాజరైన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో మంగళగిరిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా, దుర్వినియోగంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ జి.శేఖర్‌బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన విద్యార్థుల జీవితాలు నాశనమవుతుందని, సరదాగా అలవాటు చేసుకొని చివరకు మత్తు పదార్థాలు లేకుండా ఉండలేని పరిస్థితికి వస్తున్నారని అన్నారు. మత్తు మైకంలో చదువుకు దూరమవుతూ విలువైన శక్తిని నిర్వీర్యం చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాల వ్యసనపరులను గుర్తించి, వారిని సంబంధిత పునరావాస కేంద్రాలకు పంపి చికిత్స ద్వారా వారిని సాధారణస్థితికి తీసుకు రావాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని ముందుగా గుర్తించి, వారికి అవగాహనా, కౌన్సిలింగ్ ఇచ్చి, డి అడిక్షన్ సెంటర్లకు పంపించాలని అన్నారు. ఈ విషయమై ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా తీసుకొని పనిచేయాలని సూచించారు. అనంతరం నీతోడు మానసిక వికాస కేంద్రం సైకాలజిస్టు జి.అనూష మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా కీడు ఎక్కువగా చేస్తుందని, వ్యక్తులలో ఒంటరితనం, డిప్రెషన్‌కు సోషల్ మీడియా కారణమవుతోందని, తద్వారా నిద్ర లేమికి దారితీస్తుందని అనేక అధ్యయనాల ద్వారా తెలుస్తోందని అన్నారు. సోషల్ మీడియాతో వచ్చే దుష్ప్రభావాల గురించి చెబుతూ వెనకబడిపోతున్నామనే భయం, ఒంటరితనం, నిరాశ ,ఆందోళన, సైబర్ బెదిరింపులు ఉంటాయని అన్నారు. డీ-అడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని, నూజివీడు మండలం పొనసనిపల్లిలో ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ ఏర్పాటు చేసిన బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఉన్నట్లు చెప్పారు. ఇలాంటి సమస్యలతో ఉన్న విద్యార్థులు, యువత 9490492020 ఫోన్ నంబరులో సంప్రదించాలని అన్నారు. అనంతరం కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జి.సత్యనారాయణ మాట్లాడుతూ సరైన అవగాహనతో మాదకద్రవ్యాలను కట్టడి చేయవచ్చు అని, ఈ అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నవజీవన్ బాల భవన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ బి రమేష్, మండల విద్యాశాఖ అధికారి యన్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

29 న మంగళగిరిలో కరాటే ఛాంపియన్‌షిప్

ప్రజాశక్తి-మంగళగిరి

ఈ నెల 29వ తేదీన ఆదివారం జపాన్ షిటోరియో కరాటి స్కూల్ ఆధ్వర్యంలో కరాటి ఛాంపియన్ షిప్-2023 నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు మంగళగిరి కరాటే కోచ్ డి.ప్రభాకర్ గురువారం తెలిపారు. గౌతమ బుద్ధ రోడ్డు వెంబడి గల ఈద్గా షాది ఖానాలో నిర్వహించనున్న ఈ కరాటి ఛాంపియన్‌షిప్‌ను ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు చెప్పారు ఆసక్తిగలవారు ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనవచ్చునని, మరిన్ని వివరాలకు 90307 61929, 9848491015 నంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

ప్లాట్‌ఫారం రిక్షాలు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాక గ్రామంలో పది మంది రిక్షా కార్మికులకు గురువారం ప్లాట్‌ఫారం రిక్షాలు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కార్యదర్శి కొల్లి శేషు మాట్లాడుతూ అధికారం లేకపోయినా నారా లోకేష్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, నియోజకవర్గ పరిశీలకులు ఎం.సత్యనారా యణ, గ్రామ అధ్యక్షులు పి.వీరేంద్రనాథ్ పాల్గొన్నారు.

శ్రీ రంగపురం ఛానల్ ఆయకట్టుకు సాగునీరివ్వండి : కాంగ్రెస్ పార్టీ

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ఖరీఫ్ సీజన్ మధ్యలోనే వ్యవసాయానికి సాగు నీరు అందక పోవడం ప్రభుత్వ అనాలోచిత పాలనను తెలియజేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి విమర్శించారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కా శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని కట్టెంపూడి, తాళ్లపాలెం గ్రామాలను సందర్శించిన ఆయన సందర్శించారు. సాగునీరందక ఎండుతున్న వరి, జామ, బొప్పాయి పొలాలను సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ శ్రీ రంగపురం ఆయకట్టుకు నీరందించి, ఎండుతున్న పైరులను కాపాడాలని, రైతులను, ముఖ్యంగా కౌలు రైతులను ఆదుకోవాలని అన్నారు. జక్కా శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ రంగపురం ఛానల్ రైతులు ఎదుర్కుంటున్న నీటి కొరతను తీర్చి, రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో గుం టూరు జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, మంగళగిరి ఇంచార్జి షేక్ సలీం, పొన్నూరు మండల కాం గ్రెస్ అధ్యక్షులు చలికొండ రవిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు కూరపాటి సతీష్, చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షులు మండలనేని కోటయ్య , యువజన కాంగ్రెస్ నాయకులు కాలేషా, ఫణి, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఈ-క్రాప్ నమోదు

ప్రజాశక్తి -మంగళగిరి రూరల్

మంగళగిరి సబ్ డివిజన్ పరిధిలో వంద శాతం ఈ క్రాప్ నమోదు చేశారని, సంబంధిత జాబితాను గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవిన్యూ అధికారుల ద్వారా ధ్రువీకరణ 100 శాతం పూర్తయిందని అలాగే రైతుల ఈ కె వై సి నమోదు కూడా పూర్తి ఐనదని తెలిపినారు. సబ్ డివిజన్ పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి, తాడికొండ, మరియు తూళ్లూరు మండలాల లోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో, అన్ని సచివాలయాల్లో ఈ నెల 26 వ తేదీ నుంచి మూడురోజుల పాటు ఈ క్రాప్ ముసాయిదా జాబితాను ప్రదర్శిస్తున్నట్లు మంగళగిరి సహాయవ్యవసాయ సంచాలకులు తెలియ జేశారు. ఈ జాబితాలపై గ్రామాల్లో గ్రామ సభలు రైతు భరోసా కేంద్రాల సిబ్బంది .మండల వ్యవసాయ అధికారులు నిర్వహిస్తారని అన్నారు. వీటిని రైతులు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే రైతు భరోసా కేంద్రం లోని వ్యవసాయ సహాయకులకు రాత పూర్వకంగా తెలియజేయాలని కోరారు. నవంబర్ 1 న తుది జాబితాను ప్రదర్శిస్తారని ఆ తర్వాత ఎలాంటి మార్పులకు అవకాశం ఉండదని తెలిపారు. మార్పులు, చేర్పుల అనం తరం నవంబర్ 1న ప్రదర్శించే తుది జాబితా ఆధారంగానే పంట కొనుగోళ్లతో పాటు పంట బీమా, పంట నష్టపరిహారాలను ప్రభుత్వం అందిస్తుందని వివరించారు.

పంట నమోదు వివరాలు సరిచూసుకోవాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

రైతులు పేర్లను, పంట నమోదు వివరాలను చరి చూసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి బి శ్రీనివాస్ నాయక్ తెలిపారు. అన్ని రైతు భరోసా కేంద్రాలలో పంట నమోదు చేసుకున్న రైతుల పేర్లను, పంట నమోదు వివరాలను ప్రదర్శించడం జరిగిందని , వాతావరణ ఆధారిత పంటల బీమా, ధాన్యం కొనుగోలు, ప్రకృతి వైపరీత్యాలు వలన జరిగే పంట నష్టాలకు ప్రభుత్వ పథకం ద్వారా పొందేందుకు ఆర్‌బికె కేంద్రాల ద్వారా రైతులు వేసిన పంట వివరాల నమోదు తప్పనిసరి అని చెప్పారు. రైతు నమోదు చేసుకున్న పంట వివరాలలో ఏమైనా తప్పులు ఉంటే రైతు భరోసా కేంద్ర సిబ్బందికి తెలియజేసి సరిచేయించుకోవాలని అన్నారు.పంట నమోదు చేసుకోని రైతులు వివరాలను రైతు భరోసా కేంద్రం సిబ్బందికి తెలియజేసి పంట నమోదు చేయించుకోవాలని అన్నారు.

ఈ-క్రాప్ ముసాయిదా జాబితా

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మండలంలోని మేరికపూడిలో ఈ-క్రాప్ నమోదుకు సంబంధించిన సామాజిక తనిఖీ నిమిత్తం జరిగిన గ్రామ సభలో గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖాధికారి నున్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి జె. వాసంతి, గ్రామ నాయకులు కె. బ్రహ్మారెడ్డి, పి.వెంకట్రామిరెడ్డి, వ్యవసాయ విస్తరణ శాఖాధికారి షేక్ సుభాని పాల్గొన్నారు.

వృద్ధులకు కళ్ళజోళ్ళు అందిస్తున్న కార్పొరేటర్ స్మిత పద్మజ

ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు సిటీ

కార్పొరేటర్ బొడ్డుపల్లి స్మిత పద్మజ బడుగు బలహీన వర్గాల సంక్షేమ జగనన్న లక్ష్యమని 41 వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డుపల్లి స్మిత పద్మజ అన్నారు గురువారం నగరపాలక సంస్థ పరిధి లోని 41వ డివిజన్ లో దాక్షిణ్య పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై లోటుపాటుల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఏమైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సామాజిక సాధికారిక బస్సు యాత్ర ప్రారంభమైందని 175 నియోజకవర్గాల్లో 3 దశల్లో సామాజిక సాధికార యాత్ర సాగుతుందన్నారు. బస్సు యాత్ర ద్వారా వైఎస్ జగన్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం ఏ రకంగా జరిగిందో ప్రజలకు వివరిస్తామన్నారు. అనంతరం మందుల కిట్లను వృద్ధులకు అందజేశారు. కార్యక్రమంలో దాక్షిణ్య పాఠశాల అధినేత టి.వి.రావు, చుక్క రత్న మన్మోహన్ , డిపిఎంఒ, సోమశేఖర్ , శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దేవిడ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్: స్థానిక పద్మశాలిపేట ముస్నిమస్తాన్ మున్సిపల్ ఉర్దూఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యశిబిరాన్ని తెనాలి మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ పరిశీలించారు. జనరల్ ఒపి-29, ఆర్థోపెడిక్-26, సర్జరీ-16, ఆప్తమాలజి-27 ఒపి లను

పరీక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు, మున్సి పల్ హెల్త్ అధికారి డాక్టర్ కారుమూరు హెలెన్ నిర్మల తది తరులు పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 11 మంది విద్యార్థినీవిద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పి.సరళ కళ్ళజోళ్లను పంపిణీ చేశారు

28న చంద్రగ్రహణం.. ఆలయాలు మూసివేత

ప్రజాశక్తి-మంగళగిరి

ఈనెల 28న చంద్రగ్రహణం సందర్భంగా మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఎగువ, దిగువ సన్నిధులు, ఉపాలయాలు సాయంత్రం 4 గంటలకు వరకు మూసివేస్తున్నట్లుగా ఆలయ ఈవో ఎ.రామకోటిరెడ్డి గురువారం తెలిపారు. తిరిగి 29 వ తేదీన ఉదయం 8 గంటల నుండి శ్రీస్వామి దర్శనానికి యాత్రికులను అను మతించనున్నట్లు దేవస్థానం ఈవో రామకోటిరెడ్డి తెలిపారు.

తోపుడుబండి అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి క్రిష్టియన్‌పేటకు చెందిన వృద్ధురాలు వరలక్ష్మికి వైసిపి నాయకులు గురువారం తోపుడుబండి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాలసోమిరెడ్డి, కుమారి, ఎస్.అశోక్, కె.నాగరాజు, చింటు తదితరులు పాల్గొన్నారు.

రెండో తేదీ వరకూ నరసరావుపేటలో రైళ్లు ఆగవు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :గుంటూరు డివిజన్‌లోని సాతులూరు-నరసరావుపేట-మునుమాక స్టేషన్ల మధ్య డబ్లింగ్ పనుల కోసం ప్రీ ఎన్‌ఐ మరియు నాన్ ఇంటర్‌లాకింగ్ బ్లాక్‌లు పురోగతిలో ఉన్న నేపథ్యంలో వచ్చే నెల 2వ తేదీ వరకు నరసరావుపేట రైల్వే స్టేషన్లో అన్ని రైళ్లను నిలుపుదలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు నరసరావుపేట స్టేషన్ మాస్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుండి రైళ్లు రాకపోకలు నిలిపివేశామని తెలిపారు. ఇప్పటికే ఉన్న ప్లాట్‌ఫారమ్‌లో కొంత భాగం తీసివేయబడటంతో షెడ్యూల్ స్టాప్ రైళ్లకు ప్లాట్‌ఫాం ఉండనందున రైళ్లు రాకపోకలకు అంతరాయ ఏర్పడిందని, మరమ్మతులు పూర్తి చేసుకుని నవంబర్ 3నుండి రైళ్లు యథావిధిగా నరసరావుపేట స్టేషన్‌లో ఆగుతాయని తెలిపారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న విద్యాశాఖ అధికారులు

సీస్ పరీక్షలకు డిగ్రీ విద్యార్థులే పరిశీలకులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (సీస్) ఫీల్డ్ లెవెల్ పరీక్షలకు పరిశీలకులుగా డిగ్రీ విద్యార్థులు వ్యవహరిస్తారని మండల విద్యాశాఖాధికారి-2 వి జయంతి బాబు తెలిపారు. స్థానిక నందుల పేట ఎన్నార్ై డిగ్రీ కళాశాల విద్యార్థులతో విద్యాశాఖ అధికారులు గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంఇఒ జయంతి బాబు మాట్లాడుతూ సీస్ పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలను విద్యార్థులకు తెలియ జేసేందుకు ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు డైరెక్టర్ జి లలిత ప్రసాద్ మాట్లాడుతూ నవంబర్ 3న జరగనున్న సీస్ పరీక్షలకు తెనాలి, కొల్లిపర మండలాల్లో ఎంపికైన 3, 6, 9 తరగతుల విద్యార్థుల అభ్యసనస్థాయి సామర్థ్యాలను పరీక్షించేందుకు పరీక్షలు నిర్వహిస్తా మన్నారు. సుమారు 75 మంది విద్యార్థులను ఇన్విజిలేటర్స్ గా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా కేటాయించిన పాఠశాలకు ముందురోజే వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. పరీక్ష నిర్వహించే పాఠశాల వివరాలు, పరీక్ష వ్రాసే విద్యార్థుల వివరాలను ముందుగానే సేకరించాలన్నారు. ఇన్విజిలేటర్లగా వ్యవహరించే డిగ్రీ విదుర్థులకు ప్రభుత్వం గౌరవవేతనం అందిస్తుందన్నారు. అనంతరం అకడమిక్ మానిటరింగ్ అధికారి సత్య కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సీస్ పరీక్షను కట్టిదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్లు భద్రతా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించా మన్నారు. సందేహాలు నివృత్తికి మండల విద్యాశాఖ అధికారులను సంప్రదించి, విజయవంతంగా పరీక్షలను నిర్వహించాలని అధికారులకు సూచించారు.

క్యాంపులో ఫైరింగ్ శిక్షణ తీసుకుంటున్న కేడెట్లు

ఆర్‌విఆర్‌లో కొనసాగుతున్న ఎన్‌సిసి శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

చౌడవరంలోని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో 10-ఆంధ్ర గరల్స్ బెటాలియన్ ఎన్‌సిసి ఆధ్వర్యంలో గత ఐదు రోజుల నుండి గుంటూరు జోన్ పరిధిలో ఎన్‌సిసి బాలికలకు జరుగుతున్న ఏటిసి-5 క్యాంపు కొనసాగుతుంది. ఇప్పటి వరకూ మాక్‌డ్రిల్, టగ్ ఆఫ్ వార్, రన్నింగ్, కవాతు, లీడర్‌షిప్, ఫైరింగ్‌లలో శిక్షణ అందించటం జరిగిందని క్యాంపు కమాండ్ కల్నల్ నీరజ్‌కుమార్ పేర్కొన్నారు. బాలికల్లో వివిధ రకాల ఒత్తిళ్లను అధిగమించేందుకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై అవగాహన సదస్సు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తుపాను, భూకంపాలు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తు పరిణామాలు సంభవించినప్పుడు ధైర్య సాహసాలతో ప్రజలను కాపాడేందుకు చేపట్టాల్సిన చర్యలను, ముందస్తు జాగ్రత్తలపై 10వ బెటాలియన్ ఎన్‌డిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో కూడా ఈ క్యాంపులో శిక్షణ అందించనున్నట్లు కల్నల్ నీరజ్ కుమార్ తెలిపారు. ఇప్పటి వరకూ జరిగిన వివిధ రకాల శిక్షణల్లో ఉత్తమ ప్రతిభ చూపిన 80 మంది విద్యార్థినులను హైదరాబాద్‌లో నిర్వహించే ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్‌లో పాల్గొనేందుకు పంపినట్లు చెప్పారు. ఈ కాంపిటీషన్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేసి, జనవరి 26న ఢిల్లీలో జరిగే రిపబ్లిక్‌డే పరెడ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించి, అందుకు తగిన శిక్షణ అందించటం జరుగుతుందని పేర్కొన్నారు. అసాంఘిక శక్తుల నుండి ఆత్మరక్షణకు ధైర్యంగా ఎదుర్కొనటానికి, బాలికల్లో ఆత్మ విశ్వాసానికి ఈ శిక్షణ దోహదపడుతుందని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ క్యాంపు కమాండెంట్ కల్నల్ రెజిత్ ముకుందన్, క్యాంపు ఎస్.ఎం.సుబేదార్ పాణ్యం రఫీ పాల్గొన్నారు.

8న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

విశాఖ ఉక్కు పరిరక్షించి, కడప ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి

మీడియా సమావేశంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం వచ్చే నెల 8న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని అవ్వారు భావన్నారాయణ భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, డి.వైఎఫ్ఐ జిల్లా కార్య దర్శి ఆంజనేయరాజు, ఆంధ్రప్రదేశ్ నిరు ద్యోగ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మర్రివేముల శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోట సాయి, టీఎన్ఎస్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏనుగంటి భార్గవ సాయి మాట్లాడారు. 32 మంది ప్రాణ త్యాగాలతో, వామపక్ష ఎమ్మెల్యేల, ఎంపీల పదవి త్యాగంతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా అన్ని విద్యార్థి, యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కి పిలుపు నిచ్చామన్నారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా ఇనుము గనులు కేటాయించకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు

అభివాదం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు అమలు చేయలేదన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే లక్షలాదిమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా వెనుకబడిన ప్రాంతాలు అభివద్ధికి నిధులు ఇవ్వకుండా నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అమలు చేయకపోవడాన్ని రాష్ట్రంలోని బిజెపి నేతలు, అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు మోడీని ఎందుకు ప్రశ్నించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుందని రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువ య్యాయని ఆరోపించారు. కేసుల భయంతో మోడీ ముందు మోకరిల్లుతున్నారని రాష్ట్ర విభజన హామీలలో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం కేంద్రం ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం రెండు సార్లు శంకుస్థాపన చేసినా ఆచరణలో పురోగతి లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరి రక్షణ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్య మాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 30వ తేదీన పల్నాడు జిల్లా నరసరావుపేటలో జిల్లా స్థాయిలో ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహిస్తామని తెలిపారు. నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పేజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్‌కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి సహకరించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఆనంద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో ఉత్సాహంగా రీల్స్ ఫెస్టివల్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని ప్రముఖ కేబుల్ నెట్ వర్కు ట్రాన్స్‌మీడియా, ఎన్ఎక్స్‌టి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక పోటీల్లో విజేతలకు గురువారం బహుమతి ప్రదానం జరిగింది. ప్రత్యేకంగా మహిళల కోసం రీల్స్ ఫెస్టివల్ నిర్వహించారు. గత నెల రోజుల నుండి నిర్వహించిన రీల్స్ పోటీలకు మహిళల నుండి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. బందావన్ గార్డెన్స్ క్యాపిటల్ హోటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త బండ్లమూడి రోజారాణి, యేలూరి హాస్పిటల్ చీఫ్ డాక్టర్ ఎం. మానస ముఖ్య అతిథిగా హాజరై రీల్స్ ఫెస్టివల్ విజేతలకు బహుమతులను అందజేశారు. శుభమస్తు షాపింగ్ మాల్ మేనేజర్ లు సీహెచ్ సుమంత్, శివప్రసాద్, కార్తికేయ డెవలపర్స్ మేజేజింగ్ డైరెక్టర్ దేవిరెడ్డి ఏడుకొండలు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ జ్యూయలరీ షోరూం మేనేజర్ గోపీ కిరణ్, సహస్ర జ్యూయలరీ సంస్థ నిర్వాహకులు దీప్తి, ట్రాన్స్ మీడియా డైరెక్టర్ పి. సాయి శ్రవణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విజేతలను అభినందించారు. ట్రాన్స్ మీడియా డైరెక్టర్ కె. సంధ్య సారథ్యంలో రీల్స్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. ఈ వేడుకలలో గుంటూరు, విజయవాడకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రీల్స్ ఫెస్టివల్ కి హాజరైన మహిళల కోసం హౌసీ, తంబోలా లాంటి పోటీలను నిర్వహించారు. మహిళలు ఎంతో ఆసక్తిగా పాల్గొని పోటీలలో తమ ప్రతిభను చాటారు. పోటీలు ముగిసిన అనంతరం వారికి బహుమతులను కూడా అందజేశారు. మహిళలలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందకు రీల్స్ ఫెస్టివల్ నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా అతిధిలు తెలిపారు. ప్రత్యేకంగా విజయదశమి వేడుకలను పురష్కరించుకుని రీల్స్ ఫెస్టివల్స్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మహిళలకు తగిన ప్రోత్సహం వస్తుందన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న బండ్లమూడి రోజారాణి

వివిఐటి లో నరకాసుర చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఐడియల్ ఫిల్మ్ మేకర్ బ్యానర్ పై రూపొందుతున్న నరకాసుర చిత్ర బందం గురువారం నంబూరు వివిఐటిలో సందడి చేసింది. సుముఖ క్రియేషన్స్ సెబాస్టిన్ దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో రక్షిత్ అట్లూరి, అపర్ణ జనార్దన్, సంకీర్తన విపిన్ హీరో, హీరోయిన్లు గా నటిస్తున్నారు. డిసెంబర్ 3న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో చిత్రప్రచారంలో భాగంగా నంబూరు వివిఐటి కళాశాలను చిత్ర యూనిట్ సందర్శిం చారు. కళాశాల విద్యార్థులతో సినీమా బృందం కాసేపు ముచ్చటిం చింది. నృత్యాలు, సెల్ఫీలతో హీరో హీరోయిన్లు కాసేపు సందడి చేశారు. కార్యక్రమంలో హీరో రక్షిత్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే విధంగా చిత్రాన్ని రూపొందిం చామన్నారు. యాక్షన్, కామెడీ, ఎమోషన్ మేళవింపుతో వినోద భరితంగా ఉండబోతు ందని అన్నారు. మంచి హీరోగా గుర్తింపు తెచ్చుకోవడమే లక్ష్యంగా చిత్ర సీమలో స్థిరపడ్డానని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో హీరో రక్షిత్ సెల్ఫీ

భవిత కేంద్రాల్లో ఖాళీల భర్తీకి స్కిల్‌టెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు : ఉమ్మడి గుంటూరు జిల్లాలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 18 హెచ్ఐ/విఐ కేటగిరీకి చెందిన ఐఇఆర్‌పి పోస్టులకు జిల్లా సంయుక్త కలెక్టర్, నియామక కమిటీ చైర్మన్ జి.రాజకుమారి అధ్యక్షతన జిల్లా స్థాయి ఎంపిక కమిటీ గురువారం స్కిల్ టెస్ట్ నిర్వహించారు. కలెక్టరేట్‌లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన ఈ స్కిల్ టెస్ట్‌కు 40 మంది అభ్యర్థులకుగాను 39 మంది హాజరయ్యారు. ఈ ఎంపిక కమిటీలో గుంటూరు, పల్నాడు, బాపట్ల డిఇఒలు పి.శైలజ, కె.శామ్యూల్, పి.వి.జె.రామారావు, గుంటూరు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, ఎంపిక కమిటీ కన్వీనర్ జి.విజయలక్ష్మి, సహిత విద్య విషయనిపుణులు డాక్టర్ వి.సాయికృష్ణ, జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఎంపికైన వారి తుది జాబితాను కలెక్టర్ పరిపాలనా పరమైన ఆమోదంతో త్వరలో జారీ చేస్తామని జెసి రాకుమారి తెలిపారు.